

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 240 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 27, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# దేశ ఎన్నికల నియమావలి ఎటు పోతుంది?



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్




దేశ ఎన్నికల నియామవాళి దారి తప్పుతుందా?

ప్రజల తలరాతను మార్చే ఎన్నికల నియామవళి అదుపుతప్పుతుంది.

నేరచరిత్ర కలిగిన నేతలు రాజకీయాలను శాసిస్తున్నారు.

ఎన్నికల్లో ఫలితాలు ఉల్టా పల్టా కావడానికి అధికారం సహకరిస్తుందా.?

ప్రజల ఓట్లను పక్కదారి పట్టిస్తున్నది ఎవరు.?

నీతిమాలిన రాజకీయాలను ప్రోత్సహించడం అప్రజాస్వామికం కాదా.?

అడ్డదారిలో గెలుస్తూ వ్యవస్థలను అన్ని విధాల నాశనం చేస్తున్నారు.

ఎన్నికల పట్ల ఏమాత్రం నమ్మకం చూపించని ప్రజలు.

నిజాయితి కలిగిన నాయకులు ఓడిపోతుండడానికి కారణం సాంకేతిక ఎన్నికల ఫలితా లేనా!?

భారతదేశ ఎన్నికల నియమావళిని తప్పుపడుతున్న ప్రపంచ దేశాలు.

డాక్టర్ బరిగెల శివ.

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అంతరించిపోతున్న రాజకీయ విలువలకు ఎన్నికల నియమావళి తోడుగా నిలుస్తుందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.సామాన్య ప్రజలకు న్యాయం చేస్తామంటూ ప్రారంభమవుతున్న ఎన్నికల సరళిపట్ల రాజకీయ నాయకులు ప్రజలను నమ్మించడానికి ఎక్కడలేని కుయుక్తులు పన్నుతున్నారన్నారు. భారతదేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో చూసిన ఎన్నికలు జరుగుతున్న తీరు పట్ల ప్రజలు ఏమాత్రం సంతృప్తిగా లేరన్నారు.ఎక్కడ చూసినా వేల సంఖ్యలో రాత్రికి రాత్రి ఓట్లు పుట్టుకొస్తుండడం ఎన్నికల నిర్వహిస్తున్న అధికారుల తప్పిదాలుగా భావించాల్సి వస్తుందన్నారు.ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యాక ఓటర్ జాబితాలో ఓట్లు మారుతుండడం ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నికలంటు దేశ ప్రజలకు సాంకేతమిచ్చిన కేంద్ర ప్రభుత్వం ఓటర్ జాబితా లిస్టులో ఆధార్ కార్డును జతచేస్తూ ఒకే వ్యక్తి ఒకే ఓటు అనే కట్టుదిట్టమైన నియమాలను వెలుగులోనికి తెచ్చినప్పటికిని పలు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలలో ఓటర్ లిస్టులో జాబితాలు తార్మరైపోతూ రాత్రికి రాత్రే వేల సంఖ్యలో ఓట్లు పుట్టుకస్తుండడం రాజకీయ ఎన్నికల ప్రక్రియ తప్పుదారిలో నడుస్తుందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పక్కదారి మళ్లించే స్థాయికి ఎన్నికలు జరుగుతున్న తీరు రుజువు చేస్తుందని వాపోయారు. నేరచరిత్ర కలిగిన వ్యక్తులను రాజకీయ పదవులు బలపరుస్తున్నాయని గుర్తుకు

- మిగతా 2లో..

## 30న నిసార్ రాకెట్ ప్రయోగం

అమెరికాతో సంయుక్తంగా తయారీ
క్రయోజనిక్ ఇంజన్ సాంకేతికతలో భారత్ విజయం

వివరాలు 2లో

## రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

వారు గడ్డి తింటున్నారా..అన్నం తింటున్నారా
మా ప్ఘత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం
బిఆర్ఎస్వీ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు



2



## సిద్ధాంత రాజకీయలు లేవు.. స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తాన్నాయ్

2

తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక - సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్
జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదాన కార్యక్రమంలో సిఎం రేవంత్

## ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

రాయ్‌పూర్,జూలై26(జై భీమ్ న్యూస్):

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మరోమారు ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనాస్థలి నుంచి భారీగా ఆయుధాలను భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. బీజాపూర్ జిల్లాలోని నైరుతి ప్రాంతంలో మావోయిస్టుల ఉనికికి సంబంధించి సమాచారం అందగా భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో ఎదురుకాల్పులు చోటు-చేసుకున్నాయి. కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు- సమాచారం. ఈనెల 28 నుంచి ఆగస్టు 3 వరకు అమరవీరుల వారోత్సవాలకు మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఈ వారోత్సవాలకు ముందే ఎన్‌కౌంటర్ చోటు-చేసుకోవడం గమనార్హం.

## అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రూ.5 లక్షలు

వచ్చేనెల 15లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్

వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ, వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

4



## భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, వంకలు

హుస్సేన్ సాగర్‌లో నాలుగు తూములు ఎత్తివేత

పూర్తిస్థాయికి లక్నవరం సరస్సు నీటిమట్టం

కడెంలో పూర్తిస్థాయికి చేరిన నీటిమట్టం

వివరాలు 2లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem STRUGGLE FOR JUSTICE TV సామాన్యుడి ఆయుధంగా

# దేశ ఎన్నికల నియమావళి ఎటు పోతుంది ?

మొదటి పేజీ తరువాయి

చేశారు. దేశ ఎన్నికల నియామవవళి పట్ల ఏర్పడిన కమిటీ ఈ మధ్యకాలంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సభ్యులంతా ఏకమై ఏకపక్షంగా బ్యాలెట్ ఎన్నికల నియమావళి మొగ్గు చూపడం దేశ రక్షణ కోసమేన్నారు.ఎన్నికలు జరిగిన తర్వాత వివి ప్యాడ్ల లెక్కింపుల కోసం అనుమానిత నియోజకవర్గాలలో సీజ్ చేయబడిన స్ట్రాంగ్ రూమ్స్ చాటుమాటుగా దాటేస్తుండడం ఎన్నికల ప్రక్రియ తప్పిదాలకు ప్రధాన కారణం అవుతున్నాయన్నారు. రాజకీయ నాయకుల గెలుపు ఓటమిలో సునాయాసంగా శాసిస్తున్న ఈవీఎం మిషిన్ల ఎన్నికల పద్ధతి ఏకపక్షపు గెలుపులను ప్రోత్సహిస్తుందన్నారు. అప్రజాస్వామికమైన పద్ధతిలో రాజకీయ నాయకులను బలవంతపు పార్టీ మార్పులు కొనసాగిస్తున్నారన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలను అమలు పరచడంలో పూర్తిగా విఫలమవుతున్న ప్రభుత్వాలు నేరుగా ప్రజలను మోసగిస్తున్నాయన్నారు. భారతదేశంలో ఈవీఎంలను హ్యాక్ చేస్తున్నట్లు మా దగ్గర రుజువులు ఉన్నాయని అమెరికా ఇంటెలిజెంట్ చీఫ్ తులసి గబ్బార్డ్ పత్రికా ముఖంగా ప్రపంచ దేశాలకు తెలియజేయడం అనేది భారతదేశ ఎన్నికల నియమావళి ప్రక్రియ ఎంతటి తప్పుదారిలో నడుస్తుందో దేశ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.ఎన్నికల ఓట్ల లెక్కింపు సరళలో ఆశావాహక అభ్యర్థుల బతుకు ఒకసారిగా ఆగమవుతుందని దానివల్ల గెలవాల్సిన నాయకులు ఓడిపోతూ ఓడిపోవాల్సిన నాయకులు గెలుస్తున్నట్లు పలు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలు ఈవీఎం మిషిన్ల రూపంలో బలపరుస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్య విలువలు పతనమవుతుండడానికి ప్రధాన కారణం ఈవిఎం ఎన్నికల నియమావళి అంటూ తప్పు పట్టారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యాక ఆయా రాష్ట్రాలలో ఓటర్ల జాబితా ఏక మొత్తంలో పెరుగుతుందన్నారు. ఇప్పటికే భారత అత్యున్నత న్యాయస్థానంలో ఈవీఎం ఎన్నికల ప్రక్రియపై పలు అనుమానాలు వెలువేత్తబడుతూ కేసులు వేయవడగా కేంద్ర ప్రభుత్వం అధికార బలాన్ని ఉపయోగించి వాటిని కొట్టివేయించే ప్రయత్నం చేస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రభుత్వాలను పడగొట్టాలన్న,ప్రభుత్వాలను నిలబెట్టాలన్నా ఎన్నికల నియమావళిపై ఆధారపడే రోజులు ఎప్పుడో పోయాయన్నారు. పార్టీ ఫిరాయింపులకు పెద్దపీట వేస్తూ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. ఉన్నపాటుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతో బీసీ కులగణణ అమలు చేయడం పట్ల కేంద్ర ప్రభుత్వంపై బలవంతపు ఒత్తిడిని తీసుకొస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా ఒక్కసారిగా పడిపోయిన మోడీ ప్రభంజనం పట్ల దేశ రాజకీయ నాయకులు మౌనాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు.అందులో భాగంగానే దేశ ఉపరాష్ట్రపతి రాజీనామా చేయడం రాజకీయ ఎత్తుగడల్లో అంతర్భాగంగా మారిపోయిందన్నారు. అప్పుడే దేశ ప్రధాని నరేంద్ర మోడీపై వ్యతిరేక వర్గాల కుట్రలు మొదలయ్యాయని పేర్కొన్నారు.రాజకీయ వయోపరిమితి దగ్గరపడడంతో విమర్శకులు ఎక్కువైపోతున్నారన్నారు. దేశ రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించిన నేత పక్కకు తప్పుకోవాల్సిన పరిస్థితులు ఏర్పాటుతున్నాయా?అంటూ పెద్ద ఎత్తున వ్యతిరేక స్వరాలు వినిపిస్తున్నాయన్నారు. దేశం నలుమూలల మతోన్మాద దాడులను ప్రేరేపిస్తున్నది ఎవరు? వాటన్నింటినీ కేవలం రాజకీయ స్వలాభం కోసమే కొనసాగిస్తున్నట్లుగా దేశ ప్రజలు భావిస్తున్నారన్నారు.చివరకు దేవుళ్లను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని తీవ్రంగా మందలించారు. దేవుళ్లను స్వార్థపూరిత రాజకీయాలకు వాడుకునే స్థాయికి రాజకీయాలను దిగజారిస్తునారన్నారు. ఎన్నికల అనగానే పార్టీ ఫండ్ వసూలు మారు మోగుతున్నాయని. అవసరాల నిమిత్తం వ్యాపారవేత్తలు పార్టీ ఫండ్ రూపంలో ఆయా పార్టీలకు డబ్బుల సమకూరుస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా రాజకీయాల్లో పైసా ప్రభావం ఒక్కసారిగా పెరిగిపోవడంతో రాజకీయాలపై ప్రజలు అసంతృప్తి నెలకొన్నదన్నారు. దేశాన్ని పట్టిపీడిస్తున్న రాజకీయ ఎన్నికల నియమావళి తప్పుడు పద్ధతులు రూపుమాపబడాలన్నారు. సామాన్య ప్రజల ఆశలు, ఆశయాలను నీరుగారిస్తున్న రాజకీయ నాయకులు రాజకీయాలలో కొనసాగడానికి ఏమాత్రం వీలులేదన్నారు. నేరచరిత్ర కలిగిన నాయకులు పోలీస్ వ్యవస్థకు బాసులుగా చలామణి అవుతున్నారన్నారు. పరిశుద్ధమైన రాజకీయాలను బజారుకు లాగుతున్న అవకాశవాద నాయకుల పట్ల దేశ ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఓట్ల పోలింగ్ శాతాలకు ఓట్ల లెక్కింపు లకు నాయకుల మెజార్టీ గెలుపులకు ఏమాత్రం సంబంధం లేకుండా ఎన్నికలు జరుగుతున్నాయని వాటన్నిటిని ప్రజలు క్షేత్రస్థాయిలో పసిగట్టాలన్నారు. దేశ రాజకీయాలపై ప్రపంచ దేశాల్లో ఎన్నడు లేని విమర్శలు వస్తున్నాయన్నారు. ఎన్నికలు జరుగుతుండగానే ఎలక్షన్ అధికారుల మార్పు అనివార్య మగుతుండడం రాజకీయ స్వలాభంలో భాగం లాంటిదన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా గాని ఎన్నికల్లో నెగ్గి పంతం గెలిపించుకుంటున్నారు తప్ప నీతి కలిగిన ఎన్నికలను కొనసాగించడం కోసం తాపత్రయపడటం లేదన్నారు. ఎన్నికల నియామావళి పద్ధతి మారకపోతే రాజకీయ మనుగడకు అర్థం ఉండదని. ఎన్నికల్లో నాయకుల అఫిడవిట్స్ లలో తప్పుడు తడాకలను పట్టించుకుంటున్న నాథుడే లేడన్నారు. భారత రాజ్యాంగ నియమావళిని అనుసరిస్తూ జరగాల్సిన ఎన్నికలు అధికార పద్ధతిలో సాగుతున్నాయని ప్రజలు తప్పుపడుతున్నారన్నారు. ప్రజల జీవన విధానం అభివృద్ధి చెందకపోవడానికి కారణం ఏకపక్షంగా సాగుతున్న ఎన్నికల విధానమేనంటూ. రాజకీయ నాయకులు ఎన్ని తప్పులు చేసిన ఎన్నికల అధికారులు పట్టించుకోలేకపోతున్నారన్నారు. కులాల వారిగా అధికారం దక్కించుకుంటూ పోవడం కోసమే ఈవీఎంల ఎన్నికల పద్ధతిని తీసుకొచ్చినట్లు ఉన్నదని తెలుపుతూ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న అసమర్థపు నాయకులు ప్రజా విశ్వాసాన్ని పోగొట్టుకుంటున్నారన్నారు, విలువలతో కూడిన రాజకీయాలను ఎప్పుడు కొనసాగిస్తారంటూ ప్రజలు మర్లపడుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా బ్యాలెట్ ఎన్నికల నియామవాళిని కొనసాగించాలని ప్రజలు ప్రభుత్వాలకు చురుకలు వేస్తున్నారన్నారు. రాజకీయ ఎన్నికల్లో పాల్గొనబోయే నాయకుల అర్హతలపై నూతన చట్టం తీసుకురావాలని, తప్పుడు ధృవపత్రాలతో ఎన్నికల్లో పాల్గొంటున్న నాయకులను రాజకీయాల నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నియమావళిలో తప్పులకు పాల్పడుతున్న అధికారులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించి ఓటు హక్కు విలువను కాపాడాలని సూచిస్తూ రాజకీయాలకు పరిపక్వతను తేవాలన్నారు. జనాలకు నమ్మకంలేని ఎన్నికలు జరిగినా ఒకటే. జరగకపోయినా ఒకటేనంటూ ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయ ఎన్నికలు జరిగినప్పుడే ప్రభుత్వాలపై ఎన్నికల అధికారులపై ప్రజలకు నమ్మకం ఉంటుందని లేనిపక్షంలో ప్రపంచ దేశాల్లో భారత దేశ ఎన్నికల నియమావళి తప్పుగా, బూచిగా చిత్రీకరించబడుతూ మనకు మనమే మన పరువును తీసుకుంటున్నట్లుగా ఉంటుందన్నారు.

# సిద్ధాంత రాజకీయలు లేవు..స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తాన్నాయ్

**తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక**
**సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్**
**జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదాన కార్యక్రమంలో సిఎం రేవంత్**

హైదరాబాద్,జూలై26(జై భీమ్ న్యూస్):




ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే ప్యత్రేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ-, ఇక్ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమెక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు- అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్శిల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మెనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

# 30న నిసార్ రాకెట్ ప్రయోగం

**అమెరికాతో సంయుక్తంగా తయారీ**
**క్రయోజనిక్ ఇంజన్ సాంకేతికతలో భారత్ విజయం**

బెంగలూరు,జూలై26(జై భీమ్ న్యూస్):

భారత్, అమెరికా కలిసి సంయుక్తంగా తయారు చేసిన 'ఎర్త్ ఇమేజింగ్ శాటిలైట్ అయిన సింథటిక్ ఎపర్చర్ రాడార్ శాటిలైట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఇది ఒక సాంకేతిక అద్భుతం, గేమ్ ఛేంజర్‌గా మారుతుందని చెబుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు నుంచి ప్రాణాలను కాపాడేందుకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుంది. 1.3 బిలియన్ డాలర్ల పైగా ఖర్చుతో భారత్, అమెరికాలు కలిసి ఈ శాటిలైట్‌ని రూపొందించాయి. భారత్ లోని శ్రీహరికోట లాంచింగ్ సెంటర్ నుంచి ఈ ఉపగ్రహ ప్రయోగం జరుగుతుంది. భారతీయ రాకెట్ ద్వారా నిసార్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఒకప్పుడు, 90లలో అమెరికన్లు ఈ రాకెట్ అభివృద్ధిని దెబ్బతీయాలని చూశారు, ఇప్పుడు అదే రాకెట్ ద్వారా నిసార్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టబడుతుంది. జూలై 30న ఈ రాకెట్ శ్రీహరికోట నుంచి లాంచ్ చేయబడుతుంది. ఇస్రో చెబుతున్న దాని ప్రకారం.. నిసార్ ఉపగ్రహం 2392 కిలోల బరువు ఉంటుంది. 12 రోజుల వ్యవధిలో ఇది మొత్తం భూమిని అన్ని వాతావరణాలు, పగలు, రాత్రుల్ని స్కాన్ చేసి డేటా ఇస్తుంది. నిసార్ భూమి ఉపరితలంపై మార్పులను, మంచు పలకల కదలికలు, వృక్ష సంపద మార్పులు చేర్పులను గుర్తించగలదు. దీనిని జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మార్క్ 2 రాకెట్ ఉపయోగించి ప్రయోగిస్తారు. ఇది దేశీయంగా అభివృద్ధి చేసిన క్రయోజనిక్ ఇంజన్‌తో పనిచేసే రాకెట్. 90లలో ఈ సాంకేతికత భారత్‌కు రష్యా నుంచి అందకుండా అమెరికా అడ్డుకుంది. ఎక్కువ బరువు ఉండే, ఎర్త్ సింక్రోనస్ ఆర్బిట్‌లో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి భారీ రాకెట్లు- అవసరం అవుతాయి. ఇది క్రయోజనిక్ టెక్నాలజీ ఉపయోగించుకుంటుంది. భారత్ సొంతగా తన క్రయోజనిక్ టెక్నాలజీని అభివృద్ధి చేసుకునేందుకు 20 ఏళ్లు కష్టపడింది. అమెరికా తిరస్కణలు భారత్‌ని మరింత సమర్థంగా పనిచేసేలా చేసింది. ఈ టెక్నాలజీ పొందకుండా భారత్‌పై ఆంక్షలు, ఒత్తిడిని కూడా ప్రయోగించింది. భారత శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి ఈ టెక్నాలజీని అభివృద్ధి చేశారు. ప్రస్తుతం, ఈ నిసార్ శాటిలైట్‌ని జీఎస్ఎల్వీ మార్క్ -2 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. దీనికి స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్లను వాడుతున్నారు. చివరకు అమెరికా అహంకారాన్ని భారత్ సవాల్ చేసి ఈ టెక్నాలజీని సాధించింది. నిసార్ నాసా, ఇస్రోల 50:50 శాతం భాగస్వామ్యంతో తయారవుతోంది. నిసార్ ప్రాజెక్ట్ కోసం భారత్ ఏకంగా రూ. 800 కోట్లు- ఖర్చు చేసింది.ఈ శాటిలైట్ భూమి, మంచు ఉపరితలాలను ప్రతీ 12 రోజులకు రెండుసార్లు స్కాన్ చేస్తుంది. భారత్ ఎస్-బ్యాండ్ రాడార్‌ను అందించడమే కాకుండా, రాకెట్ లాంచింగ్, ప్రయోగ సేవలను కూడా అందిస్తోంది. నిసార్ నిర్మాణానికి దాదాపుగా 11 ఏళ్లు పట్టింది.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ దుష్ప్రచారం

**మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు**

హైదరాబాద్,జూలై26(జై భీమ్ న్యూస్):

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. తెలంగాణ నుంచి ఇద్దరికి కేంద్రమంత్రి పదవులు దక్కాయని, వారిలో ఒకరు బీసీ నేతని గుర్తు చేశారు. బీజీ రిజర్వేషన్లపై చర్చించేందుకు ఎక్కడికైనా వస్తానన్నారు. అలాగే రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలు గుర్తించాలని అన్నారు. బీసీలు 56 శాతం ఉంటే.. ముగ్గురికే రాష్ట్ర మంత్రి పదవులు ఇచ్చారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ చేయాలన్నారు. కేటీఆర్, ఎంపీ సి.ఎం.రమేశ్ అంశంపై పార్టీలో చర్చిస్తాం. హెచ్‌సీయూ భూముల అంశంలో కేటీఆర్ బట్టకాల్చి మాపై వేశారు. నాపై, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిపై ఆరోపణలు చేశారని రఘునందన్‌రావు అన్నారు.

# భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, వంకలు

**హుస్సేన్ సాగర్‌లో నాలుగు తూములు ఎత్తివేత**
**పూర్తిస్థాయికి లక్నవరం సరస్సు నీటిమట్టం**
**కడెంలో పూర్తిస్థాయికి చేరిన నీటిమట్టం**

హైదరాబాద్,జూలై26(జై భీమ్ న్యూస్):

హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వాన కురుస్తోంది. ఈ వర్షంతోపాటు- నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే వరదనీటితో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. దీంతో అధికారులు నాలుగు తూము గేట్లు- ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల్లో జలకళ సంతరించుకుంది. వాగుల్లో క్రమంగా వరద ఉధృతి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో లక్నవరం సరస్సు జలమయంగా మారింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ సరస్సులో వరద నీరు 28 అడుగులకు చేరుకుంది. దీంతో పాటు- మేడారంలోని జంపన్న వాగు వద్ద వరద బ్రిడ్జిని తాకేలా ప్రవహిస్తుంది. దర్శనానికి వచ్చిన భక్తులు జల్లుస్నానాలు చేస్తూ.. ప్రవాహాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వాగు వైపు వెళ్లకుండా అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయం జలకళను సంతరించుకుంది. ఈ వరద నీరు చేరడంతో కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుతం 695.150 అడుగులకు చేరుకుంది. అధికారులు జలాశయం గేట్లు- ఎత్తడంతో పాలనురుగులా వరద నీరు దిగువకు ప్రవహించింది. భారీగా కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లాలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గాంధారి మండలం పోతంగల్ కుర్దు- నాగ్లూర్ శివారులోని పొలాలకు సుమారు 30 మంది రైతులు వరినాట్లు- వేయడానికి వెళ్లారు. పనులు ముగించుకుని సాయంత్రం తమ ఇళ్లకు వెళ్లేందుకు వారంతా ఆ ప్రాంతంలోని కాటేవాడి వాగును దాటు-తుండగా.. వరద ఉధృతి పెరగడంతో వారంతా చిక్కుకున్నారు. సుమారు మూడు గంటలపాటు- వరదలో నిరీక్షించారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత గుంపుగా వాగు దాటారు.

# రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

**వారు గడ్డి తింటున్నారా..అన్నం తింటున్నారా**
**మా ప్భుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం**
**బిఆర్ఎస్వీ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్,జూలై26(జై భీమ్ న్యూస్) :

తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ-ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ-ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తీతో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మీ పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిందని తెలిపారు. పోరాడిన వారికే రాజకీయంగా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.



# సంపాదకీయం

## భాగ్యనగర సౌభాగ్యం నిలిపేదెలా? !

చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొచ్చేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షాం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకోట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ధి విషయంలో పాలకులు శ్రద్ధ వహించడం లేదు. కెసిఆర్ హైదరాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు. హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రలను బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ధి చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్యలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్ధం చూసుకోవాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో బాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. నగరంలో పారిశుద్ధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన దానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలసి వస్తోంది. అలాగే అన్యాక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించు కుంటాయి. ఇకపోతే జిహెచ్‌ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్‌ఓ, వీఆర్‌ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్టయ్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్‌ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్‌ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం హైడ్రా చేపట్టిన పనులను స్వాగతించాలి. ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాలతో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ఎ÷-లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేయాలి. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించాలి. వరద నిర్వహణకు జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తం చేయాలి. నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో సాగితేనే హైదరాబాద్ మంచి నగరంగా రాణించగలదు.

## మణిపూర్‌లో భద్రతా బలగాల దాడులు

**ఇంఫాల్,జూలై26(జై భీమ్ న్యూస్):**

మణిపూర్‌లో భద్రతా బలగాలకు కీలక విజయం లభించింది. ఆ రాష్ట్రంలో గత రెండేళ్లుగా కొనసాగుతున్న హింసనను అడ్డుకుని, శాంతిభద్రతలను పునరుద్ధరించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాష్ట్రంలోని 5 లోయ ప్రాంత జిల్లాల్లో నిర్వహించిన ఆపరేషన్లలో భారత ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నిఘా సమాచారం మేరకు ఆపరేషన్ నిర్వహించినట్లు- ఐజీ కబీబ్ తెలిపారు. మణిపూర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, అస్సాం రైఫిల్స్ సిబ్బంది ఇంఫాల్ తూర్పు, ఇంఫాల్ పశ్చిమ, తౌబాల్, కాక్చింగ్, బిష్ణుపూర్ జిల్లాల్లో సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి.

# భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

**భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేలా వ్యూహం**
**దళాలతో కలిపి ప్రత్యేంగా రుద్ర విభాగం**
**సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి**

**న్యూఢిల్లీ,జూలై26(జై భీమ్ న్యూస్):**

పాక్‌తో యుద్ధం, చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో భారత సైన్యం ఎప్పటికప్పుడు వ్యూహాలను మారుస్తూ బలోపేతం అవుతోంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాల సత్తా చాటాయి. అయితే దీనిని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యంలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్'ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దీనికి 'రుద్ర' అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం 'కార్గిల్ విజయ్ దివస్ ' సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుద్ర ఏర్పాటును ప్రస్తావించారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు- జనరల్ ద్వివేది వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు- ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వ్యవస్థలు వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇదని వెల్లడించారు. అన్ని దళాలకు ఇందులో భాగస్వామ్యం ఉంటుంది. సరిహద్దులోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు భైరవ్ అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటు-చేసినట్లు- తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ బ్రిగేడ్‌లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు- ప్రజలకు హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు- ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టామన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే-జులై మధ్య భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. ముజాహిదీన్ల ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించి.. ఎదురుదాడి చేసి స్థావరాలను తిరిగి సొంతం చేసుకుంది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటూ అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు.

## అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ

**గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్**

**న్యూఢిల్లీ,జూలై26(జై భీమ్ న్యూస్) :**

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు- ప్రపంచవ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచం నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటింగ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్ఠంగా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తరువాతి స్థానాల్లో అర్జెంటీ-నా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. ఇక ఈ జాబితాలో 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

## కార్గిల్ యుద్ధవీరుల సంస్మరణ

**నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని**

**న్యూఢిల్లీ,జూలై26(జై భీమ్ న్యూస్) :**

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు. నాటి యుద్ధంలో పాక్‌పై విజయం కోసం జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితో పాటు- త్రివిధ దళాధిపతులు కూడా అమర జవాన్‌లకు నివాళులు అర్పించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్‌లకు తాను నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సడలని పట్టు-దలకు ఈ రోజు చిహ్నమని వ్యాఖ్యానించారు. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు. 1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 1999 మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకి చొరబడ్డారు. కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. కఠిన వాతావరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత జవాన్లు అద్భుత పోరాట పటిమతో పాక్ సైనికులను తరిమి కొట్టి భారత్ భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రెండు నెలల పాటు- ఈ ఆపరేషన్ సాగింది. విజయం సాధించామని భారత్ జులై 26న అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ ఆపరేషన్ సందర్భంగా 527 మంది సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు.

# ఒక అభ్యర్థి..ఒకే నామినేషన్!

**ఒకేసారి జడ్పీటీసీ, ఎంపీటీసీకి పోటీ చేయటానికి నోచాన్స్**
**కుటుంబంలోని ఓటర్లు అందరికీ ఒకే పోలింగ్‌బూత్‌లో ఓటు హక్కు**
**ఎంపీటీసీకి గులాబీ, జడ్పీటీసీ ఎన్నికకు తెలుపు బ్యాలెట్ పేపర్లు**
**స్థానిక ఎన్నికల్లోనూ నోటా! జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

గతంలో ఒక అభ్యర్థి అనేక పదవులకు పోటీచేసే అవకాశం కల్పించారు. ఇప్పుడు ఒక అభ్యర్థి ఒక్క పదవికే పోటీపడాలనే నిబంధనను తీసుకురానున్నట్లు సమాచారం. ఒక అభ్యర్థి ఒకేసారి జడ్పీటీసీ, ఎంపీటీసీ పదవులకు పోటీచేసే అవకాశమూ ఈసారి ఉండబోదని తెలుస్తున్నది. ఇలా ఈసారి స్థానిక ఎన్నికల్లో అనేక కొత్త నిబంధనలను అమలు చేయనున్నారని తెలుస్తున్నది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల చిక్కుముడి వీడకపోయినా, షెడ్యూల్ ఎప్పుడొచ్చినా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో రూపొందించిన ఓటర్ల జాబితా ఆధారంగా పంచాయతీలు, వార్డులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను విభజించారు. చనిపోయినవారి పేర్లను తొలగించి, కొత్తగా ఓటర్లను చేర్చి నూతన జాబితాను రూపొందించారు. కొత్తగా నోటాను తీసుకొస్తున్నారు. 2004 నుంచి పార్లమెంట్,అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో మాత్రమే అమలులో ఉన్న నోటా ఇప్పుడు స్థానిక ఎన్నికల్లోనూ అమలు చేయనున్నారు. ఈ మేరకు బ్యాలెట్ పేపర్లలో నోటాను ముద్రించాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎన్నికల అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీచేశారు.ఎంపీటీసీ పోలింగ్ కోసం గులాబీ,జడ్పీటీసీ ఎన్నిక కోసం తెలుపు రంగు బ్యాలెట్ల పేపర్లను సిద్ధం చేస్తున్నారు. గతంలో మండలం యూనిట్ తీసుకున్నందున ఒక కుటుంబంలో నలుగురు ఓటర్లు ఉంటే కొన్నిసార్లు వారి ఓట్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉండేవి.ఈసారి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుంటున్నందున కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ బూత్ పరిధిలో ఓటు వేసేలా చర్యలు తీసుకోనున్నారు. కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

**ఎన్నికల నాటికి కొత్త ఓటర్లకు చాన్స్..**

ఎన్నికల నాటికి కొత్త ఓటర్ల చేరిక, ఉన్నవారిలో మార్పులు, చేర్పులకు దరఖాస్తులను ఆహ్వానిస్తే వారి వివరాలతో వార్డుల వారీగా అనుబంధ జాబితానూ రూపొందిస్తారు. బ్యాలెట్ బాక్స్‌లు,బ్యాలెట్ పత్రాలను అధికారులు సిద్ధం చేసే పనిలో ఉన్నారు. గతంలో ఉన్న బ్యాలెట్లు, సీళ్లను పరిశీలించాలని ఇప్పటికే పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన ఆదేశించారు. ఎంతమంది ఎన్నికల రిటర్నింగ్



అధికారులు (ఆర్వోలు) సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు), పోలింగ్ సిబ్బంది అవసరమని గుర్తించిన వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. ఒక్కో పోలింగ్‌స్టేషన్‌కు ఒక ప్రిసైడింగ్ అధికారితోపాటు నలుగురు అధికారులను నియమించనున్నారు.

**కలెక్టర్లకు ఎస్‌ఈసీ ఆదేశాలు..**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్‌ఈసీ) ఆదేశాలను జారీచేసింది. ఎన్నికల కోసం జిల్లా స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించింది. ఈ మేరకు తాజాగా జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులను జారీచేసింది.బ్యాలెట్ బ్యాక్సులు,పోలింగ్ సిబ్బంది, కావాల్సిన సామగ్రి, ఇతర సమాచారాన్ని నిర్ణీత ఫార్మాట్‌లో పంపించాలని ఆదేశాల్లో పేర్కొన్నది.

## భూ ఉపరితలంలో జార్ఖండ్ వద్ద వాయుగుండం

**అమరావతి,జూలై26(జై భీమ్ న్యూస్):**

ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగ్లాదేశ్- పశ్చిమ బెంగాల్ తీరాల మధ్యన ఏర్పడిన వాయుగుండం భూ ఉపరితలంలోకి ప్రవేశించింది. ఇది ప్రస్తుతం ఝార్ఖండ్ ప్రాంతంపై కేంద్రీకృత మయ్యింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం .... ఈ వాయుగుండం మరికొద్ది గంటలపాటు- ఉత్తర భారతదేశంపై కొనసాగుతూ బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. ఇక, ఈ వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మరి కొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, గంటకు 50 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం కారణంగా పోర్ట్ అధికారులు 3 వ నెంబర్ ప్రమాద హెచ్చరికలను కొనసాగిస్తున్నారు. తీర ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు, వచ్చే వారం బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. దీని వల్ల రానున్న వారం కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# శాతవాహనలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్






హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

శాతవాహన విశ్వవిద్యాలయంలో పరిపాలన భవన మొదటి అంతస్తులో పరీక్షల విభాగం కొరకు నిర్మించిన భవన్నాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్. విశ్వవిద్యాలయంలో అంతర్గత నీటి సరఫరా పైప్ లైన్ ఏర్పాటు చేయడానికి 2.10 కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపనతో పాటు కొత్తగా మరమ్మతులు చేసిన సెమినార్ హాల్ ను ప్రారంభించి మాట్లాడుతూ 2008 లో దాదాపు 200 ఎకరాలు సేకరించి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించామని పార్లమెంట్ సభ్యుడిగా ఉండి కాంపౌండ్ వాల్ నిర్మాణం కూడా పూర్తి చేశామని, కొత్త కోర్సుల కోసం, ప్రాంగణాల కోసం ప్రయత్తించామని మరలా కాంగ్రెస్ ప్రభుత్వమే హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజి, కరీంనగర్ క్యాంపస్ లో న్యాయ కళాశాలను ఫార్మసీ కళాశాల్లో ఎం ఫార్మసీ ఈ విద్యా సంవత్సరానికి తెచ్చుకొన్నామన్నారు. పార్లమెంట్ సభ్యుడుగా ఉన్నప్పుడు ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సు తెచ్చామని అధికారములో ఉన్నా, ప్రతి పక్షంలో ఉన్నా కరీంనగర్ జిల్లాను విద్యలో ముందుంచటానికి ప్రయత్నం చేసానని ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యాకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీల ఏర్పాటుతో తెలంగాణలో విద్యాపరమైన ఆవిష్కరణలు చేస్తున్నామని ఆదర్శ పాఠశాలలు అభివృద్ధికై మాతృభాష, అంతర్జాతీయ భాషైన ఇంగ్లీష్ కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యముగా విద్యార్థులు స్కిల్స్ పెంచుకొని మంచి ఉద్యోగాలు సంపాదించాలని, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలని జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని శాతవాహన యూనివర్సిటీని తెలంగాణ లోనే అత్యున్నత స్థానం పొందేలా విద్యార్థులు, అధ్యాపకులు కష్టపడాలని, విద్యార్థులు పోటీ ప్రపంచంలో గమ్యాన్ని చేరేలా కష్టపడాలని, ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని మార్చ్ లోపు ఇంకో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేసి లక్ష ఉద్యోగాలిస్తమన్నారు. శాతవాహనులు పరిపాలించినందుకు విశ్వవిద్యాలయంలో వారి విగ్రహాన్ని ఆవిష్కరణ చేసుకుందామని, శాతవాహన ఉత్సవాలు కరీంనగర్ లో ఘనంగా జరుపుకుందామని జిల్లా కేంద్రం ముద్దు బిడ్డగా యూనివర్సిటీ నీ మరింత అభివృద్ధి చేస్తామని ఉమ్మడి జిల్లాకు ఎక్కడ విద్యకు సంబంధించిన సమస్యలు ఎదురైన మా దృష్టికి తీసుకురమ్మని కోరారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 4న ముఖ్యమంత్రి పెద్దపల్లి వచ్చినప్పుడు లా కాలేజి, ఇంజినీరింగ్ కాలేజీ ఇస్తామన్నారని, ఆరు నెలలలోనే మంత్రి వర్యుల సహకారముతో తెచ్చామని శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి మంత్రివర్యులు కట్టుబడ్డారని పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి ముందున్నారని విశ్వ విద్యాలయాన్ని విద్యలో, పరిశోదనలో రాష్ట్రంలో ముందుంచటానికి ప్రయత్నం చేస్తామని త్వరలో న్యాయ కళాశాలను దాదాపు 18 కోట్లతో నిర్మిస్తామని ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తీ రవికుమార్, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుజాత, ఓ ఎస్ డి టు వీసీ డా. హరికాంత్, పరిక్షల నియంత్రణధికారి డా. సురేష్ కుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జయంతి, వివిధ విభాగధిపతులు, జిల్లాకు చెందిన ఇతర ముఖ్యనేతలు, అధికారులు, విశ్వవిద్యాలయ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ సిఐ సుజాత




వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ముందస్తు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లను వారు తాగి ఉన్నారా లేదా అని పరీక్షించాలని ఆమె కోరారు, ఇటీవల కాలంలో అధిక శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రమాదాల నివారణకై స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత తెలిపారు.

## నితీశ్‌కు మద్దతు ఇచ్చి తప్పుచేశా: చిరాగ్ పాశ్వాన్

పాట్నా,జూలై26(జై భీమ్ న్యూస్):

ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగునున్న తరుణంలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కు కేంద్ర మంత్రి, లోక్ జన్‌శక్తి పార్టీ నేత చిరాగ్ పాశ్వాన్ గట్టి షాక్ ఇచ్చారు. రాష్ట్రంలో నేరాలు అదుపు చేసే సామర్థం లేని నితీష్ సారథ్యంలోని ఎన్డీయే సర్కార్‌కు మద్దతిచ్చినందుకు చింతిస్తున్నానని అన్నారు. బిహార్‌లో హోం గార్డ్ రిక్రూట్‌మెంట్‌కు హాజరైన 26 ఏళ్ల మహిళ స్పృహ తప్పిపోవడం, అంబులెన్స్‌లోనే ఆమెపై అత్యాచారం జరిగిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించిన నేపథ్యంలో పాశ్వాన్ తాజా వ్యాఖ్యలు చేశారు. హత్యలు, అపహరణలు, దొంగతనాలు, అత్యాచారాలను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పాశ్వాన్ విమర్శించారు. ఇలాంటి వారికి మద్దతు ఇచ్చినందుకు బాధపడుతున్నానని అన్నారు.

## జోనల్ లెవల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్-2025లో గెలిచిన విద్యార్థులు



బెంగళూరు జై భీమ్ న్యూస్ :

కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు మహానగరంలోని హలసూరులోని "ఈస్ట్‌వుడ్ హై స్కూల్" మైదానంలో గురువారం రోజు సిఐఎస్సిఇ జోనల్ లెవల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్-2025 ఘనంగా ముగిసింది. ఈ పోటీల్లో బెంగళూరులోని కె.ఆర్. రోడ్‌లోని పాంథర్స్ కాంబాట్ క్లబ్ (రి). తరపున అథ్లెట్లు బాలుర అండర్-17 విభాగంలో 04 బంగారు పతకాలు, 03 కాంస్య పతకాలు మరియు 02 రజత పతకాలను గెలుచుకున్నారని కోచ్ సతీష్ కుమార్ ఎస్. తెలిపారు.

## దూరవిద్య పరీక్షల టైం టేబుల్ విడుదల

జై భీమ్ న్యూస్ కే యూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్య వివిధ కోర్సుల టైం టేబుల్ ను పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ జి.పద్మజ విడుదల చేసారు. డిగ్రీ బిఏ/బికామ్./బిఎస్సి/బీబీసీ/ చివరి సంవత్సర (రెగ్యులర్) పరిక్షలు ఆగష్టు 22 వ తేది నుంచి, రెండవ సంవత్సరం (ఎక్స్ విద్యార్థులు) పరిక్షలు ఆగష్టు 23 వ తేది నుంచి, మొదటి సంవత్సరం (ఎక్స్ విద్యార్థులు) ఆగష్టు 25 వ తేది నుంచి ఎంపిక చేసిన పరిక్షా కేంద్రాలలో మధ్యహ్నం 2.00 గంటల నుంచి 5.00 గంటల మధ్య జరుగుతాయి అని వెల్లడించారు, డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ ఆగష్టు 6 వ తేది నుంచి, దీనికి సంబందించిన ప్రయోగ పరిక్షలు ఆగష్టు 21 వ తేది నుంచి, పీజీడీసిఏ రెండవ సెమిస్టర్ పరిక్షలు ఆగష్టు 7 వ తేది నుంచి, దీనికి సంబందించిన ప్రయోగ పరిక్షలు ఆగష్టు 20 వ తేది నుంచి, పీజీడీసీఏ మొదటి సెమిస్టర్ పరిక్షలు ఆగష్టు 6 వ తేది నుంచి, దీనికి సంబందించిన ప్రయోగ పరిక్షలు ఆగష్టు 21 వ తేది నుంచి, డిప్లొమా ఇన్ యోగ పరిక్షలు ఆగష్టు 6 వ తేది నుంచి, లైబ్రరీ సైన్సు (ఇయర్ వైజ్ ఎక్స్ విద్యార్థులు) పరిక్షలు ఆగష్టు 6 వ తేది నుంచి ప్రారంభం అవుతాయి అని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ చూడవచ్చు అని తెలిపారు.



## వార సంతలో వసతులు కరువు

కొండు బానేష్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు



మంచిర్యాల జిల్లా జై భీమ్ న్యూస్

తాండూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి శనివారం జరుగు వారసంతలు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఈ వారసంతకు మంచిర్యాల జిల్లా కాకుండా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి కూడా వేలాది మంది వచ్చి పోతుంటారు. సంతలో షెడ్లు, గద్దెలు, నిర్మించక పోవడంతో ప్రతి శనివారం నేలపైనే వ్యాపారం సాగిస్తున్నారని కురుస్తున్న వర్షాలకు అంతా బురద మాయంగా అలా మారి కొనుగోలుదారులు. వ్యాపారులు చాలా ఇబ్బంది పడుతున్నారని అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఉన్నదని అలాగే మూత్రశాలలు మరుగుదొడ్లు నిర్మించి వాడకంలో ఉంచాలని ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని కొండు బానేష్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు కోరారు.

## అనుమతులు లేని ప్రథమ చికిత్స కేంద్రం పేరుతో దవాఖాన, లేబరేటరీ సీజ్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఏ అప్పయ్య





హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

అర్హత లేకుండా ఎలాంటి అనుమతులు లేకుండా మడికొండలో ప్రథమ చికిత్స కేంద్రం పేరుతో దవాఖాన, లేబరేటరీ నిర్వహిస్తున్న శ్రీ సాయి శ్రీ ప్రథమ చికిత్స కేంద్రమును హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య నోటీసులు అందించి సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు కూడా అర్హులైన వైద్యులు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం అనుమతులు లేకుండా క్లినిక్ గాని ఆసుపత్రి గాని, లేబరేటరీ గాని నిర్వహించకూడదని అన్నారు. ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని, ప్రథమ చికిత్స పేరుతో అర్హతకు మించిన వైద్యం చేయకూడదన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి యాంటీబయాటిక్ లు వినియోగిస్తూ చికిత్స అందిస్తున్నట్లయితే వారిపై తగు చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అన్ని క్లినిక్లు ఆసుపత్రులను తనిఖీ చేయడం జరుగుతుందని , రిజిస్ట్రేషన్ చేయించుకున్న క్లినికల్ గాని ఆసుపత్రులు గాని నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తున్నారా లేదా రెన్యువల్ చేయించుకున్నారా లేదా పొల్యూషన్, బయోమెడికల్, ఫైర్ కు సంబంధించిన అనుమతులు ఉన్నాయా లేదా వారు అందిస్తున్న సేవలకు సంబంధించిన ధరల పట్టిక ప్రదర్శించడం జరిగిందా లేదా అనుమతి పొందిన డాక్టర్లు పనిచేస్తున్నారా లేదా మరియు ఇతర అంశాలను చెక్ చేయడం జరుగుతుందన్నారు. అనుమతులేని క్లినిక్లు గాని ఆసుపత్రులు గాని ఉన్నట్లయితే వారంలోగా వారు రిజిస్ట్రేషన్ చేసుకొనట్లయితే చట్టం నియమాల ప్రకారం వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మాత్యుల ఆదేశాల మేరకు ఈ సీజన్లో డెంగ్యూ జ్వరమని, ప్లేట్ లెట్స్ తగ్గాయని ప్రజలను భయభ్రాంతులకు గురి చేయకుండా వారికి అవసరమైన చికిత్సను అందించాలన్నారు. ఈ తనిఖీల్లో మడికొండ ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్. ఓం ప్రకాష్ స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీ జి ప్రసన్నకుమార్, హెల్త్ సూపర్వైజర్ విప్లవ కుమార్ పాల్గొన్నారు.

## ఎపిలో చట్టసభల కమిటీల ఏర్పాటు

అమరావతి,జూలై26(జై భీమ్ న్యూస్):

ఏపీలో చట్టసభలకు సంబంధించి వివిధ కమిటీలను ఏర్పాటు- చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో కమిటీలో 10 నుంచి 12 మంది సభ్యుల్ని నియమిస్తూ శాసన మండలి సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ ప్రకటన విడుదల చేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన సదుపాయాలు, వన్యప్రాణులు-పర్యావరణ పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసింది. బీదా రవిచంద్రయాదవ్ అధ్యక్షతన బీసీ సంక్షేమ కమిటీ-, వర్ల కుమార్ రాజా అధ్యక్షతన ఎస్సీ సంక్షేమ కమిటీ-, మిర్యాల శిరీషదేవి అధ్యక్షతన ఎస్టీ సంక్షేమ కమిటీ-, నజీర్ అహ్మద్ అధ్యక్షతన మైనార్టీ సంక్షేమ కమిటీ-, గౌరు చరిత అధ్యక్షతన మహిళ, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ, తోట త్రిమూర్తులు అధ్యక్షతన సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ-, పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి అధ్యక్షతన గ్రంథాలయ కమిటీలను ఏర్పాటు- చేసింది.

## గోవా గవర్నర్‌గా అశోకగజపతి

**అభినందనలు తెలిపిన చంద్రబాబు**



**అమరావతి,జూలై26(జై భీమ్ న్యూస్):**

పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా ఇవాళ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఏ పదవి చేపట్టినా హుందాగా, ప్రజాస్వామ్యబద్ధంగా అశోక్ గజపతి రాజు వ్యవహారిస్తారని కొనియాడారు. గోవా గవర్నర్‌గా నూతన బాధ్యతలను కూడా అంతే అంకితభావంతో, నిష్పక్షపాతంగా నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ సీఎం చంద్రబాబు శుభాభినందనలు తెలిపారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. అశోక్‌గజపతిరాజుతో బాంబే హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే ప్రమాణం చేయించారు. గోవా గవర్నర్ బంగ్లా దర్బార్ హాల్‌లో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, పలువురు ఏపీ మంత్రులు, అశోక్ కుటుంబంతో పాటు- ఆయన సన్నిహితులు, బంధువులు, పలువురు టీ-డీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజును గోవా సీఎం ప్రమోద్ సావంత్, మంత్రి లోకేష్ సత్కరించారు. అశోక్ గజపతిరాజుకి ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## స్వర్ణాంధ్ర సాకారం దిశగా ప్రయాణం

**శిశు వికాస కీలక ప్రగతి సూచికలు**

**స్వచ్ఛంద సంస్థలు, శిశు సంక్షేమ కమిటీలతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,జూలై26(జై భీమ్ న్యూస్) :**

స్వర్ణాంధ్ర సాకారం దిశగా చేస్తున్న ప్రయాణంలో శిశు వికాస కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)పై దృష్టిసారించాలని, ఇందుకు స్వచ్ఛంద సంస్థలు, శిశు సంక్షేమ కమిటీలతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు.దశనివారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో మిషన్ వాత్సల్యపై సమన్వయ సమావేశం జరిగింది. మిషన్ వాత్సల్య లక్ష్యాలు, జిల్లాలో వాటి సాధనలో పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిశు సంరక్షణ చట్టాలు, కుటుంబ ఆధారిత సంరక్షణకు ప్రోత్సాహం, సంస్థాగత మద్దతు, ఆర్థిక సహకారం, శిశు సంరక్షణ పథకాలు తదితరాల అనుసంధానంతో మిషన్ వాత్సల్య అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భావితరాలను మీ చేతిలో పెట్టామని.. వారి సమగ్ర అభివృద్ధికి సమష్టిగా కృషిచేయాలని సూచించారు. ఎత్తుకు తగిన బరువు, పూర్వ ప్రాథమిక విద్య, శారీరక-మానసిక ఆరోగ్యం వంటివాటిపై దృష్టిపెట్టాలని ఇందుకు అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది నిరంతర పర్యవేక్షణ కీలకమన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న, అవసరాలుగల చిన్నారుల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ వాత్సల్యను అమలుచేస్తున్నాయని.. 2023-24 నుంచి 2024-25 వరకు తల్లి లేదా తండ్రి లేని, తల్లిదండ్రులు లేని 18 ఏళ్లలోపు 551 మంది బాలబాలికలకు ఈ పథకం ద్వారా నెలకు రూ. 4 వేలు చొప్పున దాదాపు రూ. 2.73 కోట్లు- ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ఏర్పాటు-చేసిన చైల్డ్ వెల్ఫేర్ ప్రొ-టె-క్షన్ కమిటీ-లు క్రియాశీలంగా పనిచేసేలా చూడాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో బాల్య వివాహాలు, పోక్సో, బాలల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. జిల్లాలో ఉన్న 16 బాలల సంరక్షణ కేంద్రాలు ద్వారా నాణ్యమైన పారదర్శకమైన సేవలందించాలని, రెస్క్యూ చేసిన బాలబాలికలను జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొ-టె-క్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్-2015 ప్రకారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ- ముందు హాజరుపరిచి వారి ఆదేశాల మేరకు బాలల సంరక్షణ కేంద్రాల్లో వసతి కల్పించాలని సూచించారు. ప్రతి నెలా సమన్వయ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడంలోనూ, బడి బయట ఉన్న చిన్నారులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, జువైనెల్ డిపార్ట్‌మెంట్ సూపరిం-టె-ండెంట్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ- ఛైర్‌పర్సన్ సువార్త, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రాజేశ్వరరావు, డీపీవోలు సత్యవతి, జ్యోతి, సీడబ్ల్యూసీ సభ్యులు రవి భార్గవ్, సీడీపీవోలు, డీసీపీయూ సిబ్బంది, పర్యవేక్షకులు, బాలల కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి మట్టం

**భద్రాచలం,జూలై26(జై భీమ్ న్యూస్):**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరిలో క్రమంగా నీటిమట్టం పెరుగుతున్నది. శనివారం 11 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 34.4 అడుగులకు చేరింది. దీంతో స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద మెట్లు- వరద నీటిలో మునిగిపోయాయి. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం మరింత పెరుగుతుందని అధికారులు తెలిపారు. వరద ఉధృతి నేపథ్యంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు జారీచేశారు. కాగా, దుమ్ముగూడం మండలం పర్ణశాల వద్ద పర్యాటక ప్రదేశం నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగిపోయింది. దీంతో పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు కూడా భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ఈ నేపథ్యంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు.

# నేటి రిటైల్ మార్కెట్ డిజిటల్ లావాదేవీలు - కృత్రిమ మేధల సమ్మేళనం

**కేయూ ప్రొఫెసర్ బి. సురేష్ లాల్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో శనివారం రోజున డిజిటల్ ఎకానమీ ద ఇంపాక్ట్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆన్ గ్లోబల్ మార్కెట్స్ అనే అంశంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐ.సి.ఎస్.ఎస్.ఆర్) హైదరాబాద్ వారి సహకారంతో, కళాశాల ఎకనామిక్స్ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ఈ రోజు ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ ప్రొఫెసర్,సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ బి. సురేష్ లాల్ మాట్లాడుతూ ప్రపంచంలో నేటి రిటైల్ మార్కెట్ డిజిటల్ లావాదేవీలు కృత్రిమ మేధల ప్రభావంతో నిండి ఉన్నాయనీ, కంప్యూటర్ పరిజ్ఞానంతో నిత్యావసరాలను సులువుగా తీర్చే సాధనమే కృత్రిమ మేధ అని, ఈ అంశాన్ని సదస్సు ద్వారా తెలియజేయడం ద్వారా సదస్సు విజయవంతమైందని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన మెదక్ డిఈఓ ఆఫీస్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ మాట్లాడుతూ పింగిళి కళాశాలలో జరుగుతున్న జాతీయ సదస్సు ద్వారా కృత్రిమ మేధ ప్రాధాన్యతను తెలియజేయడంలో సఫలీకృతమైనదని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో భాగం అయినా డిజిటల్ లిటరసీకి అనుగుణంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ను అధ్యయనం చేయవలసిన అవసరం ఉందనీ, ప్రపంచ వ్యాప్తంగా నేటికీ జరుగుతున్న ఆర్థిక లావాదేవీలు దీనికి నిదర్శనమని అన్నారు. సెమినార్ కన్వీనర్ డా. పి.పద్మ జాతీయ సదస్సు యొక్క ఉద్దేశ్యాన్ని, లక్ష్యాలను, ప్రాధాన్యతను తెలియజేసి రెండు రోజుల సెమినార్ రిపోర్టును అందించారు. జాతీయ సదస్సుకు 150 పరిశోధనా పత్రాలు రావడం నిజంగా గర్వించదగినదని,ఇది డిజిటల్ ఎకానమీ పై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం ప్రాదాన్యతను సూచిస్తుందని అన్నారు.సదస్సు నిర్వహణకు దిశానిర్దేశం చేసిన ప్రిన్సిపాల్ కు, సదస్సు నిర్వహణలో సహకరించిన బోధన బోధనేతర సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తూ గతంలో తనకు గురువై నేడు ఈ కళాశాలలో సహాధ్యాపకురాలుగా ఉన్న ఉదయశ్రీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సదస్సుకు విచ్చేసిన అతిథులను శాలువా, పుష్పగుచ్చం, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు, పరిశోధకులు, ఔత్సాహికులు టెక్నికల్ సెషన్ లో తమ పరిశోధన పత్రాలను సమర్పించగా వారికి అతిథుల చేతులమీదుగా సర్టిఫికేట్ లు అందించారు. వివిధ కళాశాలలనుండి వచ్చిన మాలతీలత, రమణ, రవీందర్ మొదలైన సహాయాచార్యులు సదస్సు పై ఫీడ్ బ్యాక్ తెలియజేస్తూ ఈ సదస్సు భవిష్యత్తు అవసరాలను తీర్చే విధంగా సదస్సు చర్చల ఫలాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా .సురేష్ బాబు,అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం.అరుణ, అధ్యాపకులు డా. సామ్యూల్ ప్రవీణ్ కుమార్, డా. కె. శ్రీనివాస్,డా. రామకృష్ణారెడ్డి,పి డి సుజాత, మధు, సారంగపాణి, యుగంధర్, బాలరాజు, లకన్ సింగ్, సువర్ణ, రాజేశ్వరి, శ్రీలత, ఉదయశ్రీ, ప్రశాంతి, జ్యోతి, రాజు, రాజిరెడ్డి, రాంరెడ్డి, రమేష్ కుమార్, మమత, సునీత, కవిత, అరుణ, సుమలత, సమత, రత్నమాల, లక్ష్మీ కాంతం, రేణుక వివిధ విభాగాల అధిపతులు, భోధన బోధనేతర సిబ్బంది, ఇతర కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పెట్టుబడులు లక్ష్యంగా సింగపూర్‌కు చంద్రబాబు

**వివిధ పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు**

**అమరావతి,జూలై26(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టు-బడులు ఆకర్షించడం, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించ నున్నారు. శనివారం రాత్రి 11.15 గంటలకు హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు ప్రయాణమవుతున్న సీఎం... జూలై 27 ఉదయం 6:25కి సింగపూర్ చాంఘీ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఐదు రోజుల పాటు- సింగపూర్‌లో ఆ దేశానికి చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అలాగే వివిధ ప్రాంతాలను సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు కూడా సింగపూర్ లో పర్యటించనున్నారు. 27వ తేదీ ఉదయం 6 గంటలకు సింగపూర్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్న సిఎం చంద్రబాబు బృందం...పర్యటనలో తొలి రోజు మధ్యాహ్నం 2:00 గంటలకు ఓవిస్ ఆడిటోరియంలో జరిగే తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సమావేశానికి సింగపూర్‌తో పాటు- మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ తదితర దేశాల నుంచి తెలుగు పారిశ్రామిక వేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, పెట్టు-బడుదారులు, ఉద్యోగులు హాజరవుతారు. ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ- ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'తెలుగు డయాస్పోరా'కు దాదాపు 1,500 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిరుద్యోగ యువతకు భారత్ తో పాటు- వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులను ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించేలా చేయటం , ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా అవసరమైన ప్రణాళికలు అమలు, నైపుణ్యాభివృద్ధి కల్పన ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అంశాలపై తెలుగు డయాస్పోరా సమావేశం దృష్టి సారించనుంది. అలాగే తెలుగు డయాస్పోరా వేదిక నుంచి జీరో పావర్టీ మిషన్ లో భాగమైన -4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలుగు పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలను సీఎం చంద్రబాబు కోరనున్నారు. సింగపూర్ కు చేరుకున్న అనంతరం తొలి గంట నుంచే ముఖ్యమంత్రి వివిధ పారిశ్రామిక వేత్తలు, సింగపూర్ లో భారత హై కమిషనర్ లతో వరుసగా భేటీ- కానున్నారు. విమానాశ్రయం నుంచి బస చేసే హోటల్ కు చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ- కానున్నారు. అనంతరం 11:30 గంటలకు సింగపూర్ లోని ప్రముఖ సంస్థ సుర్బనా జురాంగ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. మద్యాహ్నం 12.30 గంటలకు ఎవర్‌సెండాయ్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమి-టె-డ్ చైర్మన్ తన్ శ్రీ డాటో ఏ.కె. నాథన్ తో పెట్టు-బడుల అంశంపై చర్చించనున్నారు. సాయంత్రం భారత హైకమిషనర్ నివాసంలో విందు సమావేశానికి ముఖ్యమంత్రి పాల్గోనున్నారు. పర్యటనలో రెండో రోజు జూలై 28 తేదీన సింగపూర్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ- కానున్నారు. నగరాలు, పట్టణ ప్రాంతాల్లో సుస్థిరాభివృద్ధి ప్రణాళికలపై అధ్యయనం కోసం సింగూర్ లోని బిడదారి ఎస్టేట్ ను ముఖ్యమంత్రి బృందం సందర్శించనుంది. స్టసైనలబుల్ అర్బన్ డెవలప్మెంట్ పై నిర్వహించే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు లోనూ సీఎం బృందం పాల్గోనుంది. యువతకు క్రీడలపై ఆసక్తి కలిగించేలా సింగపూర్ నిర్మించిన స్పోర్ట్స్ స్కూల్ ను కూడా ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు సందర్శించనున్నారు. పోర్ట్ ఆధారిత పారిశ్రామికీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టు ఆధారిత ఎకో సిస్టం తదితర అంశాలను కూడా పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు బృందం టు-వాస్ పోర్టులో పర్యటించనుంది. పెట్టుబడిదారుల తో నెట్‌వర్కింగ్ కోసం ఆంధ్రప్రదేశ్ - సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్‌షో కార్యక్రమంలోనూ ముమ్యంత్రి పాల్గోంటారు. ముఖ్యమంత్రి బృందం జూలై 29 తేదీన ఏఐ సింగపూర్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, కేప్పెల్ , జీఐసీ లాంటి ప్రముఖ సంస్థలతో వరుసగా భేటీ- కానుంది. ఐటీ-, ఫిన్ -టె-క్ బిజినెస్ రౌండ టేబుల్ లో 10కి పైగా అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమై చర్చలు జరుపనున్నారు. అనంతరం సింగపూర్ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ- కానున్నారు. అలాగే సింగపూర్ మాజీ ప్రధాన మంత్రి లీ హ్సియన్ లూంగ్‌తో సమావేశం అవుతారు. సింగపూర్ లోని జురాంగ్ పెట్రోకెమికల్ ఐలాండ్ సందర్శించి పారిశ్రామిక అభివృద్ధి మోడల్‌పై అధ్యయనం చేస్తారు. అలాగే సింగపూర్ లోని ప్రముఖ కంపెనీల సీఈఓల రౌండ్ టేబుల్ సమావేశంలో పోర్టులు, మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. నాలుగో రోజు పర్యటనలో భాగంగా జూలై 30 తేదీన సీఎం కేపిటా ల్యాండ్, సుమితోమో మిటు-÷-సయి బ్యాంక్, -టె-మసెక్ సంస్థలతో సీఎం సమావేశం అవుతారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం భేటీ కానున్నారు. జూలై 31 తేదీ సింగపూర్ హోం మంత్రి కే.షణ్ముగంతో పాటు- స్థానిక ప్రతినిధులతో సమావేశం కానున్న సీఎం అదే రోజు రాత్రి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారు. ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు మొత్తం 29 కార్యక్రమాలకు హాజరు కానున్నారు. అందులో 6 ప్రభుత్వ భేటీ-లు, 14 వన్-టు--వన్ సమావేశాలు. 4 సందర్శనలు, 3 రౌండ్ టేబుల్ సమావేశాలు, 2 డయాస్పోరా, రోడ్‌షో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ఐటీ-, పరిశ్రమలు, అర్బన్ డెవలప్‌మెంట్, క్రీడలు, నౌకాశ్రయాలు, ఫిన్-టె-క్ రంగాల్లో అనేక అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలపై ముఖ్యమంత్రి చర్చలు జరుపుతారు. ఈ పర్యటన రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడుల రాకకు గేట్‌వేగా నిలవనుంది. క్రీడారంగం అభివృద్ధి, పోర్ట్ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ముందడుగు పడనుంది.

# టీచర్లపై బోధనేతర బాధ్యతలు

**పనికిరాని కారర్యక్రమాలతో నెత్తిన భారం**

**యూటిఎఫ్ ఆధ్వర్యంలో టీచర్ల నిరసన**

**చిత్తూరు,జూలై26(జై భీమ్ న్యూస్):**

రెండు నెలలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న క్యాడర్ స్ట్రెంత్ సమస్య వెంటనే పరిష్కరించి జీతాలు చెల్లించాలని చిత్తూరు డీఈఓ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నిరసన తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుండి ఉపాధ్యాయులు బోధనకంటే బోధనేతర పనులకే ఎక్కువ సమయం కేటాయించవలసి వస్తున్నదన్నారు. ముఖ్యంగా యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, శిక్షణా తరగతులు పేరుతో అనేక కార్యక్రమాలు ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసాయని తెలిపారు. ఇవి కాకుండా ప్రతీరోజూ ఏదో ఒక సమాచారం విద్యాశాఖ అత్యవసరమంటూ యాప్లలో అప్లోడ్ చేయమంటున్నదని తెలిపారు. విద్యా కిట్లు పంపిణీ అప్లోడ్ చేయాలంటూ చేసిన ఒత్తిడి, ఇవికాక ఉపాధ్యాయులకు ఏ మాత్రం సంబంధంలేని 'పి 4' వంటి విషయాలు కూడా ఉపాధ్యాయులపై మోపుతున్నారని పేర్కొన్నారు. యాప్‌ల భారం తగ్గిస్తామని చెబుతూనే ఒకే యాప్లో అనేక సమాచారాలు పెట్టమంటున్నారన్నారు. క్రిందిస్థాయి అధికారుల ఒత్తిడి తట్టుకోలేకున్నారని పేర్కొన్నారు. బదిలీలు గడచి నెలరోజులు గడవినా ఇప్పటికీ వేలాదిమంది ఉపాధ్యాయులు రిలీవింగ్కు నోచుకోలేదని అన్నారు. వేలాది పాఠశాలలు సింగిల్ టీ-చర్ స్కూల్సుగానే పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పేరుకు 5గురు టీచర్లు ఇచ్చినా పలు పాఠశాలల్లో ఇద్దరే పనిచేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులపై బోధనా భారం ఎక్కువగా ఉందని, మరోవైపు ఉపాధ్యాయులు సెలవులు వినియోగించుకునే స్వేచ్ఛ లేకుండా ఆంక్షలు విధిస్తున్నారని ఆగ్రహించారు. ఆప్షనల్ సెలవులు, లోకల్ సెలవులు వినియోగించుకోవడంపై ఉన్నత అధికారుల ఆంక్షలు ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రతీ పని అర్జంటుగా గంటల్లో పూర్తి చేయాలనే అధికారులు, దాదాపు 25 వేలమంది ఉపాధ్యా యులు 2 నెలలుగా జీతాలు లేకున్నా పట్టించుకోవడంపై ఉపాధ్యాయుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. బదిలీలు గడచి 45 రోజులు కావస్తున్నా బదిలీ ఉత్తర్వులలో చేసిన మార్పులపై ఇంతవరకు ఆర్థికశాఖ అనుమతి పొందకపోవడం, కేడర్ స్ట్రెం÷-రత్, పొజిషన్ ఐడిల సమస్య పరిష్కారం కాకపోవడం, ఉపాధ్యాయుల పట్ల విద్యాశాఖ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని భావన సర్వత్ర నెలకొని ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయాల ఎదుట నిరసన చేపట్టమని తెలిపారు. కాబట్టి తమ ఆందోళన గమనించి బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, ఉపాధ్యాయులకు 2 నెలలుగా చెల్లించవలసిన జీతాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. సోమశేఖర్ నాయుడు, ఎన్. మణిగండన్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌ను అంబేడ్కర్‌తో పోల్చడమా

**మండిపడ్డ బిజెపినేత షెహజాబ్**

**న్యూఢిల్లీ,జూలై26(జై భీమ్ న్యూస్):**

ఓబీసీ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పూర్తిగా అర్థం చేసుకోవడంలో విఫలమయ్యానని, దానిని సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నానని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఢిల్లీ తల్కటోరా స్టేడియంలో చేసిన వ్యాఖ్యలపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. రాహుల్‌కు కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ మద్దతుగా నిలిచారు. ఓబీసీలకు రాహుల్ శుక్రవారం నాడు మాట్లాడుతూ, 2004 నుంచి తాను రాజకీయాల్లో ఉంటు-న్నానని, అయితే ఓబీసీ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను తాను పూర్తిగా అర్థం చేసుకోవడంలో చారిత్రాత్మకంగా విఫలమయ్యానని అంగీకరించారు. వ్యవసాయ ఉత్పత్తి, మౌలిక సదుపాయాల అభివృద్ధి సహా దేశ ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా వారికి తగిన గుర్తింపు, ప్రతిఫలం లభించడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుల సర్వేతో రోల్ మోడల్‌గా నిలిచిందని ప్రశంసించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రతిచోటా ఇలాంటి సర్వేలను అమలు చేస్తుందన్నారు. రాహుల్‌ను రెండో అంబేడ్కర్‌గా ఉదిత్ రాజ్ అభివర్ణించడంపై బీజేపీ ప్రతినిధి షెహజాబ్ పూనావాలా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ రెండో అంబేడ్కర్ గురించి మాట్లాడుతోందని, కానీ ఒరిజనల్ అంబేడ్కర్‌ను ఏనాడు గౌరవించలేదని విమర్శించారు.

# బిసి రిజర్వేషన్లపై ఎక్కడైనా చర్చకు సిద్ధమే

**కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం**

**మంత్రివర్గంలో బిసిలకు పెద్దపీట వేయాలి**

**బిజెపి మెదక్ ఎంపి రఘునందన్ రావు డిమాండ్**

**హైదరాబాద్,జూలై26(జై భీమ్ న్యూస్) :**

బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ఆయన బహిరంగ సవాల్ విసిరారు. గత మూడు రోజులుగా ఎక్కడ చూసినా బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని రఘునందన్ రావు ధ్వజమెత్తారు. నాలుగున్నర దశాబ్దాలలో బీజేపీ బీసీలకు ఏం చేసిందో నేను చెబుతా. మరి బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో పీసీసీ చీఫ్, విప్ ఆది శ్రీనివాస్ చెబుతారా అని రఘునందన్ రావు సవాల్ విసిరారు. తాను గణాంకాలతో చర్చకు వస్తానని, ఎక్కడ రమ్మంటే అక్కడ వస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గం మళ్ళీ ఏర్పాటు చేయాలని, బిసిలకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉంటే ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వడం కరెక్టేనా ఆది సీనన్నా అని ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ 250 మందిని ముఖ్యమంత్రులను చేస్తే అందులో 43 మంది మాత్రమే ఓబీసీలు ఉన్నారని తెలిపారు. అదే బీజేపీ 68 మంది ముఖ్యమంత్రులను చేస్తే అందులో 21 మంది ఓబీసీలు ఉన్నారని పేర్కొన్నారు. అంటే, బీజేపీ 31 శాతం ఓబీసీలను సీఎంలుగా చేసింది, కాంగ్రెస్ పార్టీ 17 శాతం మందిని మాత్రమే సీఎం చేసిందని వివరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా లక్ష్మణ్ ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీకి బండి సంజయ్ ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్‌డీఏ కూటమిలో 20 మంది ముఖ్యమంత్రులు ఉంటే ఐదుగురు ఓబీసీలు, ముగ్గురు ఎస్టీలు, ఇద్దరు మైనార్టీలు ముఖ్యమంత్రులుగా ఉన్నారని తెలిపారు. మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో కేవలం ఇద్దరు ఓబీసీలు మంత్రులుగా ఉంటే, మోడీ క్యాబినెట్‌లో 21 మంది ఓబీసీలు మంత్రులుగా ఉన్నారని గణాంకాలు చెప్పారు.దేశానికి రాష్ట్రపతిగా దళితులను, గిరిజనులను చేసిన ఘనత బీజేపీదని రఘునందన్ రావు అన్నారు. తెలంగాణకు రెండు కేంద్ర మంత్రి పదవులు ఇస్తే, అందులో ఒక బీసీకి మంత్రి పదవి ఇచ్చామని గుర్తుచేశారు. ఇకపోతే కేటీఆర్, ఎంపీ సీఎం రమేష్ ఎపిసోడ్ పై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేటీఆర్ బీజేపీ ఎంపీలపై బట్ట కాల్చి మీద వేశాడని మండిపడ్డారు. హెచ్‌సీయూ విషయంలో కేటీఆర్ మొదట కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తనపై ఆరోపణలు చేశారని రఘునందన్ రావు గుర్తుచేశారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించాలి

**నూతన మార్కెట్ కమిటీకి ఎమ్మెల్యే గిడ్డి సూచన**

**కోనసీమ,జూలై26(జై భీమ్ న్యూస్):**

నూతన ఒరవడితో రైతులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గం తగిన గుర్తింపు తీసుకురావాలని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ కోరారు. నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ- కార్యాలయంలో శనివారం ఎఎంసి ఛైర్మన్ పెనుమాల లక్ష్మి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ డైరెక్టర్లు అంతా రైతుల దీర్ఘకాల సమస్యలు గుర్తించి ప్రణాలికలు సిద్ధం చేసుకోని వాటి పరిష్కారానికి కృషి చేసి మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యదర్శి జి. ప్రదీప్ మే, జూన్ నెలల ఆదాయ వ్యయాలు వివరించారు. ఛైర్మన్ లక్ష్మి మాట్లాడుతూ అధికారులు, డైరెక్టర్లు, రైతులు సలహాలు, సూచనలతో మెరుగైన సేవలందిస్తామన్నారు. మార్కెట్ కమిటీ- ప్రధాన కార్యాలయం ఉత్తరం వైపు ప్రహరీ నిర్మాణం, సిసి రోడ్లను ఆనుకుని ఉన్న స్థలం గ్రావెల్ ఫిల్లింగ్ చేయుట, సైకిల్ షెడ్ నిర్మాణం, విద్యుత్ స్తంభాలు మరమ్మతులు చేసి మార్కెట్ యార్డ్ చుట్టూ విద్యుత్ లైట్లు- ఏర్పాటు- చేయుటకు సమావేశం తీర్మానించడమైయినది. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ గుడాల వెంకటరమణ, డైరెక్టర్లు బండారు శ్రీను, బొక్కా లలితా దేవి, కందిబోటి సత్య ఈశ్వరి, కుంపట్ల మల్లికార్జునరావు, లంకె వెంకటలక్ష్మి, లూటు-కుర్తి సత్యనారాయణ, నిమ్మకాయల వెంకటలక్ష్మి, నూకల విశ్వేశ్వరరావు, పెంట ఏసు కుమారి, పినిశెట్టి రామచంద్రశేఖర్, చిట్టాల రామ జోగేశ్వరరావు, పితాని వెంకటేశ్వరరావు, నగరం సర్పంచ్ జాలెం రమణకుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ కేసులో అవినీతిపరులకు శిక్ష తప్పదు

**మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**

**అంబేడ్కర్ కోనసీమ,జూలై26(జై భీమ్ న్యూస్) :**

ప్రజాస్వామ్యంలో తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదని ఏపీ రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. తప్పుచేసి తప్పించుకందామంటే కుదరదని అన్నారు. గత పాలకులు మద్యంలో రూ.4 వేల కోట్లు- అవినీతి చేసి జైలుపాలయ్యారని ఎద్దేవా చేశారు. మద్యం కేసులో నిజాలు బయటకు వస్తున్నాయని, వైకాపా నేతల బండారం బయటపడుతోందన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆయా గ్రామాల్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైకాపా హయాంలో తెదేపా నాయకులు, కార్యకర్తలపై పెట్టిన కేసులపై విచారణ జరిపించి న్యాయం చేస్తామన్నారు.

# రైతు సమస్యలపై కూటమి నిర్లక్ష్యం

**పొగాకు పంటలకు పడిపోయిన ధరలు**

**ఎరువుల సరఫరాలో పూర్తి నిర్లక్ష్యం**

**రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి**

**కర్నూలు,జూలై26(జై భీమ్ న్యూస్):**

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కార్మిక కర్షక భవన్లో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత రెండు సంవత్సరాల నుండి పొగాకు పంటను విస్తారంగా సాగు చేస్తున్నారు. గత సంవత్సరం బాగా రేటు- పలకడంతో రైతులు పొగాకు పంట వైపు మల్లారని చెప్పారు. అయితే ఈ సంవత్సరం అత్యధికంగా రైతులు పొగాకు పంట సాగు చేయడం వలన కంపెనీ వారు రేటు- పూర్తిగా దిగ్గోచారని ఇది చాలా అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 18 వేల రూపాయలు గతంలో రేటు- ఉండగా ఈ సంవత్సరం 15000 ఇస్తామని అది కూడా ఇవ్వకుండా 5000, 4000 ,6000 మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు చాలామంది రైతుల దగ్గర పూర్తిగా కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వం పై విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు మాటల్లో స్వర్గం చూపిస్తున్నారు తప్ప ఆచరణలో రైతులకు మేలు చేసింది లేదని ఆయన ధ్వజమెత్తారు. కర్నూలు జిల్లాలో ప్రధానంగా మూడు మండలాల్లో పంట విస్తారంగా వేశారు. అక్కడక్కడ కొన్ని మండలాల్లో వందల ఎకరాల్లో సాగు చేయడం జరిగినది .కంపెనీ వారు ప్రచారం చేయడం వల్ల పంట విస్తారంగా వేశారని వేసిన పంటను పూర్తిగా కొనుగోలు చేయక పోవడం దుర్మార్గమని ఇప్పటి-కై-నా మిగిలి ఉన్న పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు-చేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంటలు లేక ధరలు లేక ఎరువులు పురుగుల మందులు అందక ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని ప్రభుత్వం పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. యూరియా రైతులకు అవసరమైనంత అందించడంలో విఫలమైందని రైతులకు అవసరమైనటు-వంటి డి ఏ పి, యూరియా అందజేయాలని, అవసరంలేని ఎరువులు అంట కట్టకూడదని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యపై సంఘటితమై రైతు వ్యతిరేక విధానాలపైన పోరాడాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో పండిన పొగాకుపంటను పూర్తిగా కొనుగోలు చేయాలని ఇప్పటికే అనేక రూపాలలో ఆందోళన చేసినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు- వ్యవహరిస్తుందని, కంపెనీలకు వత్తాసు పలుకుతుందని, ప్రైవేటు- వ్యక్తులను పంపించి 1000 2000 ఇవ్వాలని డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. ఈ సమస్యపై పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డికి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. విజ్ఞాపన పత్రం అందుకున్న పాణ్యం ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కానీ హామీ హామీగానే మిగిలిపోయింది తప్ప ఇంతవరకు పొగాకు రైతుల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఇదే సమస్యపై కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి విజ్ఞాపన పత్రం ఇవ్వాలని వెళ్లగా రైతుల పట్ల, రైతు సంఘం నాయకుల పట్ల చాలా దురుసుగా, అనుచితంగా ప్రవర్తించారని ఎక్కువసేపు నిలబడితే మక్కిలు ఇరుగుతాయని అని అనడం ఒక ప్రజాప్రతినిధిగా తగునా అని అన్నారు.రైతు సంఘం కార్యకర్తలపై ఎమ్మెల్యే అనుచరులు చెయ్యి చేసుకోవడానికి పోగా అక్కడున్న పోలీసులు నివారించడంతో సద్దుమణిగిందని ఆయన అన్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పొగాకు పంటను కర్నూలు కల్లూరు, ఓర్వకల్లు, వెల్దుర్తి, ఎమ్మిగనూరు మండలాల్లో పంటను సాగు చేశారని మంచి పంట వచ్చినప్పటికి అమ్ముడు పోక పోవడం వల్ల ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి అనేక రకాలుగా ఇప్పటికే ఆందోళనలు చేయడం జరిగింది. అయినా సమస్య పరిష్కారం కాలేదు రైతుల దగ్గరనే పొగాకు మిగిలి ఉన్నది రైతుల దగ్గర ఉన్న పొగాకును కొనుగోలు కేంద్రం ఏర్పాటు- చేసి పూర్తిగా కొనుగోలు చేయాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా కలెక్టర్ దృష్టికి మరొకసారి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపునిస్తున్నది. కార్యక్రమంలో పొగాకు రైతులందరూ పాల్గొనాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# నేతలకన్నా పార్టీయే సుప్రీం

**కాంగ్రెస్ బిసి పాలిటిక్స్ పేరుతో మోసం**

**బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు**

**మహబూబ్ నగర్,జూలై26(జై భీమ్ న్యూస్):**

బీజేపీలో ఎంత పెద్ద నాయకుడైన సరే పార్టీనే సుప్రీమని తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు స్పష్టం చేశారు. పార్టీ ముందు అంతా ఒక్కటేనని అన్నారు. శనివారం రామచందర్ రావు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎమ్మెల్సీగా నన్ను గెలిపించిన పాలమూరు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. పాలమూరు నుంచి ఇంకా వలసలు తగ్గలేదని.. పాలమూరు జిల్లా బిడ్డగా సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని పట్టించుకోవాలని కోరారు. కాంగ్రెస్ కులగుణన ఒక బూటకమని.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం ప్రజలన మోసం చేయడమేనని విమర్శించారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తేల్చి చెప్పారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారని అన్నారు. దీనికి బిజెపి వ్యతిరేకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తిరగటమే సరిపోయిందని.. రాష్ట్రంలో పరిపాలనా ఆటకెక్కిందని దుయ్యబట్టారు. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి రేవంత్ రెడ్డికి లేనే లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. పాలమూరు జిల్లా భవిష్యత్‌లో బీజేపీ అడ్డాగా మారుతోందని ధీమా వ్యక్తం చేశారు.

# సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా

**ఇతరుల వీర్యకణాలతో స్త్రీకి గర్భం**

**డిఎన్ఎ టెస్టుతో బట్టబయలైన మోసం**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

**హైదరాబాద్,జూలై26(జై భీమ్ న్యూస్):**

సికింద్రాబాద్‌లోని టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ బాగోతం బయటపడింది. భరత్ వీర్యంతో కాకుండా ఇతరుల వీర్యంతో ఓ స్త్రీకి గర్భం వచ్చేలా చేశారు.ఈ సెంటర్‌పై పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. పిల్లల కోసం టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఓ మహిళ ఆశ్రయించారు. తన భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని ఆమె కోరారు. వేరే వారి వీర్యకణాలతో సంతానం కలిగించారు వైద్యురాలు. అనుమానం వచ్చి డీఎన్ఏ టెస్ట్ చేయించారు దంపతులు. కడుపులో ఉన్న శిశువు డీఎన్ఏ వేరే వారిదిగా తేలడంతో ఆ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వచ్చిన దంపతులకు మగ బిడ్డ జన్మించింది. బిడ్డ ఎదుగుతున్న కొద్దీ అనారోగ్య సమస్యలు వచ్చాయి. కొన్ని రోజుల క్రితమే పుట్టిన బాబుకి కేన్సర్ అని తేలడంతో దంపతులు షాక్‌కి గురయ్యారు. ఈ విషయం తెలియడంతో వెంటనే మరో డాక్టర్‌ను కలిశారు దంపతులు. డీఎన్ఏ టెస్ట్ చేయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే తొమ్మిదేళ్ల క్రితం సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను సీజ్ చేశారు. అక్రమంగా అనుమతులు పొంది.. మళ్లీ నిర్వహిస్తున్నారు డాక్టర్ నమ్రత. రెండు గంటలుగా రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖల ఉన్నతాధికారులు సృష్టి సెంటర్‌లో తనిఖీలు చేపట్టారు. అక్రమంగా పెద్దఎత్తున వీర్యం నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపించి వీర్యం సేకరిస్తున్నారని అధికారులు గుర్తించారు. ఎవరైనా దంపతులు టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వస్తేనే.. విజయవాడ నుంచి డాక్టర్ నమ్రత వస్తున్నారు. నమ్రతను విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి విచారణ చేస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎంత మందికి ఇలా ట్రీ-ట్ మెంట్ ఇచ్చారు అనేదానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నకిలీ సర్టిఫికెట్ల ముఠా పట్టివేత

**హైదరాబాద్,జూలై26(జై భీమ్ న్యూస్):**

నగరంలో నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ఇద్దరిని శంషాబాద్ పోలీసులు పట్టుకున్నారు. అందిన సమాచారం మేరకు కేపీహెచ్‌బీలోని శ్రీ వ్యాస కన్సల్టెన్సీ పేరుతో నకిలీ బీకాం, బీటెక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ఆకాసపు హరీష్, మావూరి మహేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరికి విజయవాడకు చెందిన మోహన్ అనే వ్యక్తి సహాయం చేసినట్లు- పోలీసులు వివరించారు. సర్టిఫికెట్ల కోసం డబ్బులు వసూలు చేసి, అసలు ధ్రువపత్రాల్లేకుండానే 46 మందికి నకిలీ సర్టిఫికెట్లు-, 24 మంది వీటి ద్వారా విదేశాలకు ప్రయాణం చేశారని పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి 2 మొబైల్ ఫోన్లు, ఒక డెస్క్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా విదేశీ వీసాలు పొందిన అభ్యర్థుల కోసం వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం నిందితులను కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆప్యాయత అనురాగాలతో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొర్రూర్ (జై భీమ్ న్యూస్)**

తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఉన్న ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను సందర్శించారు.మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ క్యాంటీన్‌ను పరిశీలించిన వారు మహిళలకు ఆర్థికంగా స్వావలంబన కలిగించే విధంగా ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వం మరింతగా ప్రోత్సహిస్తుంది అని తెలిపారు. క్యాంటీన్ లోని కార్యకలాపాలను,మహిళల కృషిని ప్రశంసిస్తూ,వారి ఆత్మవిశ్వాసానికి అభినందనలు తెలిపారు. శనివారం మధ్యాహ్నం కార్యక్రమాలను ముగించుకొని, అటుగా వెళ్తున్న సమయంలో వర్షం చినుకులు కురుస్తున్న సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంతో హర్షంగా సమయాన్ని గడిపారు. అందరితో కలిసి వేడి వేడి బజ్జీలు తింటూ, స్టవ్ ముందు నిలబడి స్వయంగా బజ్జీలు వేయడం వారి ప్రాముఖ్యతను మరింత ఉజ్వలంగా చూపించింది.. వారితో కలిసి ఉన్న కార్యకర్తలు,నాయకులు, మహిళలు అందరూ ఈ అపూర్వ దృశ్యాన్ని ఆస్వాదించారు.ఈ దృశ్యం ద్వారా ఝాన్సి రాజేందర్ రెడ్డి గారి సాధారణ ప్రజలతో మమేకమయ్యే తత్వం, సాదాసీదా జీవన శైలి, మానవీయతతో కూడిన నాయకత్వం స్పష్టంగా ప్రతిఫలించింది. ఈ సంఘటన అక్కడ ఉన్న ప్రజల మనసుల్లో ఓ మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోయింది. బజ్జీ వాసనలతో కలసిన వాన చినుకుల మధ్య గడిపిన ఆ క్షణాలు నాయకత్వాన్ని ప్రజల జీవితాలతో ఎలా ముడిపెట్టాలో అనునయంగా చాటి చెప్పాయి.

# బీహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**జర్నలిస్టుల పెన్షన్ 15వేలకు పెంపు**

**పాట్నా,జూలై26(జై భీమ్ న్యూస్):**

అర్హులైన పాత్రికేయులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.6,000 నెలసరి పెన్షన్‌ను రూ.15,000కు పెంచుతున్నట్టు సిఎం నితీశ్ కుమార్ ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పెన్షన్ అందుకుంటున్న పాత్రికేయుడు ఎవరైనా మరణిస్తే ఆయన భార్యకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3,000 నెలవారీ పెన్షన్‌ను రూ.10,000కు పెంచినట్టు- తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ప్రజాస్వామానికి నాలుగో మూలస్తంభం పాత్రికేయులను, సామాజిక అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని నితీష్ ఈ సందర్భంగా అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరగనున్న నేపథ్యంలో నితీష్ తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, వితంతు మహిళలకు ఇస్తున్న నెలవారీ పెన్షన్లను రూ.400 నుంచి రూ.1,100కు పెంచినట్టు కూడా నితీష్ శనివారంనాడు ప్రకటించారు. 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు. అయితే జూలై బిల్లు నుంచే వినియోగదారులు లబ్ధి పొందుతారని వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో కోటి ప్రభుత్వ ఉద్యాగాలు, ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం ఇటీ-వల ప్రకటించారు

జై భీమ్ POWER OF PEOPLE

# పవన్ సార్ నన్ను నమ్మారు




# కింగ్‌డమ్ సెన్సార్ పూర్తి

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కింగ్‌డమ్'. మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్–టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ–జర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసాయి. వరుస పరాజయాల తర్వాత విజయ్ దేవరకొండ నుండి ఒక హిట్ సినిమా రాబోతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. ఈ నెల 31న వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో అడుగుపెడుతోంది కింగ్‌డమ్. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది కింగ్‌డమ్. రొటీన్ రెగ్యులర్ కథ కాకుండా ఒక డిఫ్రెంట్ కథతో వస్తున్న కింగ్‌డమ్ టీమ్ ను సినిమా వీక్షించిన సెన్సార్ సభ్యులు అభినందిచారు. ముఖ్యంగా హీరో విజయ్ దేవరకొండ నటన పట్ల సెన్సార్ సభ్యుల సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిందట. అయితే సినిమాలో కాస్త వైలెన్స్ ఎక్కువగా ఉందని, అలాగే లిప్ లాక్స్ వంటివి ఉండడంతో సెన్సార్ టీమ్ నుండి యూఎ సర్టిఫికెట్ ను జారీ చేసారు. అలాగే కొన్ని డబుల్ మీనింగ్ డైలాగ్స్ ను మ్యూట్ చేశారట. మరోవైపు కింగ్‌డమ్ – ట్రైలర్ మరికొన్ని కొన్ని గంటల్లో రిలీజ్ కాబోతుంది. –ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను తిరుపతిలో గ్రాండ్ గా నిర్వహించబోతున్నారు.



### నటి శృతిహాజన్ ఆసక్తికర కామెంట్స్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది శృతి హాసన్. అనతి కాలంలోనే భాషతో సంబందం లేకుండా దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. ప్రజంట్ తెలుగు, తమిళ, హింది, ఇంగ్లీష్ ఇండస్ట్రీలలో తనదైనా మార్క్ క్రియేట్ చేసుకుంటుంది. అయితే ఇండస్ట్రీ ఏదైనప్పటికి నటీ–మణుల తొలి సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోతే, వారిపై తక్షణమే విమర్శలు మొదలవుతాయి. 'ఐరన్ లెగ్' అనే అనుచితమైన లేబుల్ వేసి, సినిమా ఫలితం వారిపై మోపడం సాధారణమైంది. కానీ హీరోల విషయంలో మాత్రం దాని గురించి అంతగా పట్టించుకోరు. నటీ–మణుల పట్ల ఈ వివక్షత శ్రుతి హాసన్ కూడా కెరీర్ ప్రారంభంలోనే ఎదుర్కొందట.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి, తన బిగినింగ్ జర్నీ గురించి మాట్లాడుతూ.. గత ఫలితాల్ని పక్కనపెట్టి, నాపై నమ్మకంతో 'గబ్బర్ సింగ్'లో అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారికి, హరీష్ శంకర్ గారికి కృతజ్ఞతలు. నన్ను వారు నమ్మి మంచి అవకాశం ఇచ్చారు. అదృష్టవంతురాలు లేదా దురదృష్టవంతురాలు అని పిలవడం నాకు ఇష్టం ఉండదు. నేను నా పనిని ప్రేమిస్తున్నాను. నటన పట్ల నా అభిరుచి నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. బాక్సాఫీస్ వద్ద '3' మూవీ పెద్దగా ఆడకపోయినా, 'కొలవెరి డి' పాట మాత్రం ఘన విజయాన్ని సాధించింది. నేటి ఓటీటీ, పాన్ ఇండియా టెండ్‌లో ఆ సినిమా విడుదలై ఉంటే, అది పెద్ద హిట్ అయ్యేదని నమ్ముతున్నాను' అని అన్నారు. అలాగే శ్రుతి హాసన్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో ప్రీతి అనే పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే ఇందులో భాగంగా ఈ మూవీ గురించి కూడా మాట్లాడుతూ.. 'ఒక మ్యూజిక్ వీడియో పనిలో ఉన్నప్పుడు, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథ చెప్పగా, వెంటనే స్క్రిప్ట్ నచ్చి ఒప్పుకున్నాను. ఈ సినిమాలో సీనియర్ నటు–డు సత్యరాజ్ కుమార్తెగా నటిస్తున్నాను. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన పాత్ర' అని చెప్పారు.

# ముంబై థియేటర్ వద్ద అనూహ్య ఘటన

### నటుడు,నిర్మాత మాన్‌సింగ్‌పై నటి రుచి గుజ్జర్ చెప్పతో దాడి

ముంబైలోని ఓ థియేటర్ వద్ద నటి రుచి గుజ్జర్.. బాలీవుడ్ యాక్టర్, ప్రొడ్యూసర్ మాన్ సింగ్‌ను చెప్పుతో కొట్టడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. బాలీవుడ్ యాక్టర్, నిర్మాత, దర్శకుడు మాన్ సింగ్ తాజాగా తెరకెక్కించిన చిత్రం 'సో లాంగ్ వ్యాలీ'. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా జూలై 25న ముంబైలోని సినీపోలిస్ థియేటర్ వద్ద మాన్ సింగ్ చిత్ర యూనిట్‌తో పాటు– హాజరయ్యారు. ఇదే సమయంలో అక్కడకు వచ్చిన హీరోయిన్ రుచి గుజ్జర్ ఆయనపై చెప్పుతో దాడి చేశారు. అంతటితో ఆగకుండా, 'తనకు మాన్ సింగ్ ఇవ్వాల్సిన డబ్బులు ఇప్పటికీ ఇవ్వలేదని' బహిరంగంగా ఆరోపించారు. రుచి గుజ్జర్ మాట్లాడుతూ.. మాన్ సింగ్ నాకు రూ.25 లక్షలు ఇవ్వాలి. చాలా రోజులుగా అడుగుతున్నా, నిర్లక్ష్యం చేస్తున్నారు. చివరికి ఇలా బహిరంగంగా ఎదుర్కొనాల్సి వచ్చింది అని చెప్పారు. చిత్ర నిర్మాతలు గాడిదలపై కూర్చుని ఉన్నట్లు– చిత్రీకరించిన కొన్ని ప్లకార్డులను ఆమె ప్రదర్శించి కాస్త హడావిడి చేసింది. ప్రస్తుతం. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అయితే గతంలో మ్యూజిక్ ఆల్బమ్‌లకు సంబంధించి తనకు రావాల్సిన రెమ్యునరేషన్ కోసం ఆమె ఇలా హడావిడి చేసినట్లు– తెలుస్తోంది. మాన్ సింగ్ పై దాడి చేసే సమయంలో నిర్మాత కరణ్ ఆయనకు మద్దతుగా నిలిచారు. అక్కడే ఉన్న మూవీ టీం సభ్యులు రుచిని అడ్డగించి అక్కడి నుంచి తీసుకెళ్లారు. రుచి గుజ్జర్ ప్రముఖ మోడల్, యాక్ట్రెస్. మ్యూజిక్ వీడియోలు, వెబ్ కంటెంట్ ద్వారా బాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు. 2023లో మిస్ హర్యానా –టైటిల్ గెలుచుకున్నారు. ఈ ఏడాది కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రధాని మోదీ ఫోటోతో కూడిన నెక్లెస్ ధరించి అంతర్జాతీయంగా వార్తల్లో నిలిచారు. ఇప్పుడు నిర్మాతపై చెప్పుతో దాడి చేసి మళ్లీ వివాదాల్లోకి వచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ఇప్పటికే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. యాక్టర్స్, క్రిటిక్స్, ప్రేక్షకులు ఈ ఘటనపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రుచి చేసిన పనిని కొంతమంది సపోర్ట్ చేస్తున్నా, మరికొంతమంది ఈ విధానాన్ని తప్పుబడుతున్నారు.

# గర్ల్‌ఫ్రెండ్‌తో గడపాలన్నదే కోరిక

కింగ్డమ్ విడుదల నేపథ్యంలో విజయ్ దేవరకొండ బిజీగా ఉన్నారు. తన గర్ల్‌ఫ్రెండ్ కోసం ఎక్కువ సమయం కేటాయించాలనుందన్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్న విజయ్ తన ఆశలన్నీ 'కింగ్డమ్' పైనే పెట్టు–కున్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో వరుస ప్రచారాల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. మానవ సంబంధాలు ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైనవి. గత రెండేళ్లలోనే నాకు వీటి విలువ తెలిసొచ్చింది. గత రెండు, మూడేళ్లుగా నేను జీవించిన విధానం నాకే నచ్చలేదు. కుటుంబంతో కలిసి సమయాన్ని గడపలేదు. అమ్మానాన్న, స్నేహితులు, గర్ల్‌ఫ్రెండ్ ఎవరికీ సమయాన్ని కేటాయించలేదు. ఈ విషయాన్ని నాకు నేనే ఒకరోజు గ్రహించాను. అప్పటినుంచి నా పద్ధతి మార్చుకున్నాను. ఇప్పుడు నా వాళ్ల కోసం సమయాన్ని వెచ్చిస్తున్నాను. వాళ్లందరితో కలిసి విలువైన –టైమ్‌ను ఆస్వాదిస్తున్నాను' అని తెలిపారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా విజయ్ చెప్పిన గర్ల్‌ఫ్రెండ్ ఎవరంటూ మరోసారి చర్చ మొదలైంది. ఇక స్టార్ హీరోయిన్ రష్మిక, విజయ్ రిలేషన్‌లో ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఇదే ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండ తన డ్రెస్సింగ్ స్టైల్ గురించి ప్రస్తావించారు. తనకు సౌకర్యంగా ఉండే దుస్తులు వేసుకుంటానని అన్నారు. ఎలాంటి డ్రెస్ వేసుకున్నా దాన్ని ఎంజాయ్ చేస్తానని చెప్పారు. ఇక 'కింగ్డమ్' జులై 31న ప్రేక్షకుల ముందుకురానుంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. సత్యదేవ్ కీలక పాత్ర పోషించారు. జులై 28న దీని ప్రీరిలీజ్ ఈవెంట్ జరగనుంది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM